# శుభలేఖ

పోలవరపు
శ్రీహరిరావు.



"ఈ మనుషులు ఎందుకింత మారి పోతారో—" అన్నారు పెద్దాయన. ఆ అన్నతీరులో నిర్విణ్ణత, నిర్వేదం, అంత కంటె ఎక్కువగా విసుగూ ధ్వనించాయి.

ఆ పెద్దాయన్ని నేను చిన్నప్పట్నుంచీ ఎరుగుదును. ఆయన నా బోటి అనేక మందికి గురుతుల్యుడుగా భావింపబడే వ్యక్తి. "మనిషికి మార్పు సహజ"మనే సత్యాన్ని వివరిస్తూ అనేక రచనలు చేశారు. ఆయననే యింతగా సంచలింప జేసిన సంఘటన ఏమిటి. ఆ వ్యక్తు లెవరూ అనే జిజ్ఞాస నన్ను వెంటాడింది.

ఆయన అన్నమాటలనూ, అవి ధ్వనించిన తీరునూ మరోసారి మననం చేసుకున్నాను. మనుషులు మారడం సహజమైనా—ఎవరో అతివేగంగా, ధ్రువాంతరాలంత విపరీతంగా మారిపోయారనీ, అది 'దుర్భర'మనీ పెద్దాయన అభిప్రాయపడివుండాలనిపించింది. అంతగా ఆయన్ని వికలంచేసిన మూలవిషయాన్ని అన్వేషించకుండా వుండలేకపోయాను.

* * * *

ఈ పెద్దాయన్ని గురువుగా భావించే వారిలో చంద్రం ఒకడు. చంద్రం అంటే ఈయనకూడా వల్లమాలిన అభిమానం. చంద్రం స్వగ్రామానికి దగ్గరలో—ఒక బస్తీలో కాపురం పెట్టినపుడు, ఈ పెద్దాయనకూడా ఆ బస్తీలో వుండేవాడు. ఆ తర్వాత ఆయన బహుదూరంలోవున్న ఈ బస్తీకి మారిపోయాడు. ఇది జరికూడా అయిదారేళ్ళయింది. జీవన భృతికి స్వయంగా, స్వతంత్రంగా వెదుకులాడుకోవలసిన చంద్రం ఈ అయిదారేళ్ళలో పదిపన్నెండు బస్తీలు మార్చాడు.

ఉభయులూ దూరదూరంగా వుండి ఎంతెంతకాలం ముఖతః కలుసుకోకుండా వున్నా—ఉభయులూ ఒకరి విశేషాలొకరు కూలంకషంగా తెలుసుకుంటూనే వుండేవారు. పెద్దాయనకు — ఇతర మిత్రుల వివరాలకంటె, చంద్రం సంగతులూ, అతని తలిదండ్రుల మూలకుటుంబ విశేషాలూ ఎక్కువగా తెలుసు. చంద్రంపట్ల

ఈయనకుగల ప్రత్యేకాభిమానానికి ఇదో నిదర్శనం.

*            *            *

చంద్రం నాకూ్కడా సన్నిహితుడే. ఈ పెద్దాయనకు శిష్యులవంటివాళ్ళం కావడంవల్ల మాత్రమే మా యిద్దరికీ పరిచయం ప్రారంభమైనా, క్రమశః ప్రాణస్నేహితులమయ్యాం. అయినా— చంద్రం వారంరోజులక్రితం ఏదో పని మీద ఈ బస్తీవచ్చి వెళ్ళాడని నాకు తెలియనే తెలియదు. అలా వచ్చినవాడు పెద్దాయన్ని కలుసుకుని, ఆ రాత్రంతా వారి యింటనేవుండి, మర్నాటి ఉదయం రైలుకు వెళ్ళిపోయాట్ట.

మాటలసందర్భంలో వ్యక్తిగత విశేషాలూ, స్వకుటుంబ స్థితిగతులూ—స్వగ్రామంలోవున్న తమ మూలకుటుంబ పరిస్థితులూ, సోదరులు చేస్తున్న ఉద్యోగాల వివరాలూ, అక్కగారి కుటుంబ వ్యవహారాలూ అన్నీ చెప్పాడట.

ఆ మూలకుటుంబంలోని వారందరూ జీవితాలు హాయిగానే గడుపుతున్నారు—ఆదినుంచీను. చంద్రం లభించిన ప్రభుత్వోద్యోగాన్ని వలదని, తెలుగు రచయితగా స్వతంత్ర జీవనం గడపగలనని, దేశంపాలై ఎలాగో బతుకుతున్నాడు. చంద్రం పడుతున్న కష్టనష్టాలు చూస్తుంటే—ఈ పెద్దాయనకు, ఆ మూల కుటుంబసభ్యులు ఏదో పొరపాటు చేస్తున్నారని కోపంకూడా పొడసూపేది. ఈ సారి కలిసినపుడుకూడా చంద్రం తన తలిదండ్రుల కుటుంబసభ్యుల్లో ఏ ఒక్కరినిగురించీ వెలితిగాగాని, అభియోగంగా గాని ఒక్కమాటైనా జారలేదట. పైగా తనవాళ్ళంతా సహృదయులూ, హాయిగా జీవితాలు గడుపుతున్నారనే అభిప్రాయం మాత్రమే పెద్దాయనలో కలిగేట్టు మాట్లాడాడట.

*            *            *

చంద్రం అటువెళ్ళగానే, ఇటు పోస్ట్మన్ వచ్చి రెండు శుభలేఖ లిచ్చాడు. వాటిని చదివేసరికి పెద్దాయన విస్తుపోయాడు. ఒకే పెళ్ళికి వధూవరు లిద్దరి తరపునుంచీ ఆహ్వానాలు రావడం అంత ఆశ్చర్యకారణం కాదు. కాని—వధువు చంద్రానికి అన్నకూతురు. ఆ పిల్లమీద—స్వంత బిడ్డలమీదకంటె ఎక్కువ ప్రేమాభిమానాలు చూపేవాడు చంద్రం. ఆ పిల్ల చురుకుదనం, చిలిపిచేష్టలు, చదువు, మంచీచెడూ కూడా ఆప్యాయంగా ఏకరువు పెడుతూ, ఎంతో మురుసుకునే చంద్రం—ఈ పెళ్ళి విషయం చెప్పక పోవడం ఎందువల్లనోనని పెద్దాయన ఆశ్చర్యపడ్డాడు.

వరుడుకూడా ఈయనకు దగ్గరిబంధువుల బిడ్డే కావడంవల్లా, వధువు కుటుంబాన్ని చాలాకాలం తరువాత కలుసుకునే అవకాశం లభిస్తుందనే అభిమానంతోనూ—పెద్దాయన ఆ పెళ్ళికి వెళ్ళారు.

*            *            *


పెద్దాయన వెళ్ళేసరికి వధూవరులు తలంబ్రాలు పోసుకుంటున్నారు. అంత హడావుడి సమయంలోకూడా ఇరుపక్షాల పెద్దలూ ఈ పెద్దాయన్ని ప్రత్యేక గౌరవ పురస్సరంగా ఆహ్వానించి, ఉచితాసనం యిచ్చి అతిధిసత్కారాలు జరిపారు. ఈయన ఇరుపక్షాలవారినీ పేరుపేరునా పలకరించి, కుశలప్రశ్నలు వేస్తున్నారు.

అయినా ఈయన కళ్ళుమాత్రం చంద్రంకోసం వెతుకుతూనే వున్నాయి. వాడెక్కడా కనిపించలేదు.

వధూవరులను గృహప్రవేశం చేయించేముందు — చంద్రం అన్నగారు వాళ్ళిద్దర్నీ ఈ పెద్దాయన దగ్గరకు తీసుకు వచ్చి, నమస్కరించమన్నాడు. వధూవరులు ఈడూజోడూ కలిసి ముచ్చటగా వున్నారు. వాళ్ళు పాదాభివందనం చేస్తుంటే పెద్దాయన లేచి మనసారా ఆశీర్వదిస్తూ, ఇరువురి శిరాగ్రాలూ స్పృశించారు. అంతలోనే ఆయన హృదయం చివుక్కుమనే పని జరిగింది.

వధువు కళ్ళనుంచి కన్నీటిబిందువులు ఈయన పాదాలమీద పడి చురుక్కుమనిపించాయి. ఈయన తత్తరపాటు పైకి కనిపించకుండా, ఆప్యాయార్ద్రిత లతో ఆమె భుజాన్ని పట్టుకుని పైకి లేపుతూ — "ఏమిటమ్మా, ఈ శుభసమయంలో" అని అనునయించారు.

ఆ పిల్ల పసుపుతోపండిన జేబుగుడ్డను నోటికడ్డం పెట్టుకుంటూ, "చంద్రం



బాబాయి"—అనేసరికి, శోకం పెల్లుబికి, గొంతు కీచుపోయింది. పెద్దాయనతో పాటు వరుడుకూడా నిర్విణ్ణుడై ఆమెను చూస్తున్నాడు. పెద్దాయన ఆమె నేదో విధంగా ఊరడించాలని ప్రయత్నించారు. కాని—మాట పెగలక, గుండెల్లో ఏదో గూడుకట్టుకుంటున్నది. అప్పుడే పసుపు పాదుకున్న ఆ నవవధువు చెక్కిళ్ళ మీదుగా దుఃఖాశ్రుధారలు బరపుతున్న ఆ కళ్ళవెనుక—యే వెసూవియస్సో వున్న దనిపించింది ఈయనకు. అది చూడ లేనట్టు తలవంచుకున్నారు.

వధువు మేనత్త (చంద్రం అక్క), "వాడు రాకపోతే ఇప్పుడు నీకేం తక్కువయిందే? ఆ రాతిగుండెవాడికోసం, నీ లేతగుండె ఇట్లా బ్రద్దలు చేసుకుంటావా?! ఛా...పదమ్మా లోపలికి" అంటూ, వరునివెంట నడిపి, గృహప్రవేశం చేయించింది.

పెద్దాయనకు నిప్పులగుండంమీద నుంచున్నట్టుంది. ఇక అక్కడ వుండ లేక, ఇరుపక్షాలవారికీ ఒకేసారిగా ''వెళ్ళొస్తానండీ'' అని చెబుతూనే, చెప్పులు తొడుక్కోబోయారు. చంద్రం తలిదండ్రులూ, అన్నా, బావా కూడా—ఈయనలా వెళ్ళిపోవడం తమను చిన్న బుచ్చడంతో సమానమనీ, శపించినట్టే ననీ నిష్ఠురాలాడి, భోంచేసి వెళ్ళవలసిం దని ప్రాధేయపడ్డారు. ఈయన వాళ్ళ మనసుల్ని కష్టపెట్టడం యిష్టంలేక, తన మనసును దిటవుచేసుకుని—భోజనాలయ్యే వరకూ వుండక తప్పలేదు.

*　　*　　*

ఈయన తాంబూలం వేసుకుంటూం డగా—చంద్ర తల్లి, ''ఏనాడూ ఎందుకూ తంట తడిపెట్టని నా పెద్ద కొడుకు, నిన్నటినుంచీ ఎన్నిసార్లో గావురు మన్నాడు—మీ చంద్రం రాలేదని'' అంటూ, ముక్కు మునిగిన దుఃఖాన్ని ఎడంచేత్తో చీదివేసింది

చంద్రంతండ్రి పళ్లు పటపటలాడిస్తూ, ఈ పెద్దాయన మొహంలో మొహంపెట్టి, "వాడికేమన్నా బుద్ధీ జ్ఞానం వున్నా యాంట? మళ్ళీ ఏదో తెలివిగలవాడని మీ బోటి పెద్దలంతా వాణ్ణే వెనకేసుకొస్తా రుగా? మాకూ వాడికీ ఏం పగలున్నా యని పిల్లపెళ్ళికి రాకుండా వుండాలీ?" అని రొకాయించాడు.

వధువు తండ్రి డగ్గుత్తికను పెకల్చుకుని, గంభీరంగా మాట్లాడాలని వృధా ప్రయత్నంచేస్తూ, ''అయినా మాకేమన్నా పిత్రార్జితంలో వాటాలూ, పంపకాలూ ఏమైనా ఏడిశాయా కోపతాపాలు రావడానికి? నే నిప్పించిన బంగారం లాంటి ఉద్యోగాన్ని కాలదన్ని, కలం పుచ్చుకుని బజార్నపడినా వాణ్ణి నే నొక పల్లెత్తుమాట అనలేదే?" అన్నాడు.

వధువు తల్లి ఈలోగా పందిట్లోకి వచ్చి - అత్తగారి చాటున నుంచున్నట్లుంది - "తోడబుట్టినవాలెవరూ లేని కొర


తతో కుమిలిపోయాను. ఈ యింట కాలు పెట్టినప్పట్నుంచీ చంద్రమే నా తమ్ము డనుకున్నాను. అతన్ని తోబుట్టువుల కంటె, తలిదండ్రులకంటె—నేనే ఎక్కువ అత్తారబతంగా చూశాననుకునేదాన్ని. మరి—నా బిడ్డ పెళ్ళికి అతనే మొఖం చాటువెయ్యడానికి నే నేం పాపంచేశానో" అంటూనే వెక్కి—వెక్కి ఏడసాగింది.

చంద్రం అక్క అంతలో విసవిసా వచ్చి, "బాగానేవుంది మీ వరస! వెలిగాకై రానందుకు పదిమందిలోనూ వాడికే నామోషీగాని, మీరెందుకూ ఇంత వెంపర్లాడతారూ?! వాడు రాకపోతే బలాదూర్లెమ్మని వూరుకోకా!! ...పదండి, లోపల ముత్తయిదులకు వడ్డించాలి—" అంటూ రుసరుసలాడి, వదినెను, తల్లిని లోపలికి తీసుకుపోయింది.

ఆమె భర్త దీర్ఘంగా నిట్టూర్చి, "వాడు రాకపోతే తను పెళ్ళేచేసుకోనని అమ్మాయి అలిగి కూర్చుంది. బతిమాలీ, బెదిరించీ వప్పించేసరికి నా తలప్రాణం తోకకొచ్చిం దనుకోండీ!'' అన్నాడు.

* * *

పెద్దాయన ఇక వినలేకపోయాడు. త్వరత్వరగా సెలవుతీసుకుని, చరచరా బైటికి నడిచారు. ఇంతమంది ఇంతగా దిగులుపడ్డం గమనించీ, వధువు ఆంతర్యాన్ని గుర్తించీ ఈయనక్కూడా కన్నీరు తొణికింది. రోడ్డుమీద పది అంగలు



''ఈ బుట్టలోని పాముని పదవబెట్టుకుని పది రూపాయ లిప్పించండి."

వేసేసరికి దోవ కనిపించనట్టు అయింది. ఆగి, పైపంచెతో కళ్లు తుడుచుకున్నారు.

ఆయన మళ్ళీ నడవబోయేసరికి—పెళ్ళింటి దొడ్డిగుమ్మంలోనుంచి నవవధువు హడావుడిగా ఎదురొచ్చింది. ఆమె చెంగులో బరువుగా రెండుపొట్లా లున్నాయి. ఆమె వాటిని పెద్దాయనకు అందిస్తూ, ''ఒకటి మీరు తీసుకుని, ఒకటెట్లాగైనా మా బాబాయికి పంపించండి. మీకు దణ్ణంపెడతాను" అంటూ నమస్కరించింది. ఆమె ముఖంలోని దైన్య వీచికలను, సజలనేత్రాలను, వణికే పెదవులను, బిగబట్టుకోడానికి ఆమె పళ్ళ చేస్తున్న వృథా ప్రయత్నాన్ని చూచేసరికి పెద్దాయన మనసు గుబగుబలాడింది.

''అమ్మాయ్—అంత దిగులుపడకు. చంద్రం ఎందు కిలాచేశాడో, నేను కూక లేస్తాలే—'' అన్నారు. ఆమె మరింత అల్లల్లాడుతూ, ''వద్దండీ! కోప్పడేవాళ్ళ దగ్గిరికి బాబాయి రానేరాడుగా'' అంది

ఆయన వెంటనే, "సర్లేమ్మా...నే పంపిస్తాగా వాణ్ణి'' అని సర్దిచెప్పాడు.

వధువు తలవంచుకుని, ''నా లు గు రోజులు ముందుగా రమ్మని ఉత్తరం వెయ్యమంటే మా నాన్నారు విసుక్కున్నారు. శుభలేఖ లంతకుముందే పోస్టు చేశారు. బాబాయి సంగతి మీకు తెలియందేముందీ_ఏ వేళ డబ్బుంటుందో, ఏనాడు కానీకూడా వుండదో ఆయనకే తెలియదుగా. అందుకని నేను ర హ స్య ం గా కొంత డబ్బుకూడా మనియార్డరు చేయించాను. అది తిరిగొచ్చినప్పుడే నాకు అనుమానం వేసింది_బాబాయి రాడేమోనని. ఒక వేళ ఆయనదగ్గర డబ్బుండి ఆ మనియార్డరు తిప్పిపంపారేమో లెమ్మని సరిపెట్టుకున్నాను ... అసలా వూరునుంచి మ రో వూ రు వెళ్ళిపోయారేమోనండీ_ లేకపోతే నా పెళ్ళికి, రాకుండావుండరు బాబాయి" అంది.

చంద్రం మకాం మారలేదని పెద్దాయనకు తెలిసినా, ఆమెను ఊరడించడానికి, ''అంతే_అంతే అయివుంటుంది లేమ్మా...నేను క నుక్కు ం టా గా ని, ను వ్వే ం బెంగపెట్టుకోకు ... వస్తా" అంటూ వచ్చేశారు.

* * *

''ఆ శుభలేఖలు నా క ం ద డా ని కి అయిదు నిముషాల క్రితం వరకూ నా దగ్గరేవున్న చంద్రం ; ఆ కుటుంబ విషయాలే అంత ఆప్యాయంగా, వివరంగా చెప్పిన చంద్రం _ ఎందుకింతగా మారిపోయాడో నా కర్థం కాలేదు_'' అని కనుబొమలు చికిలించారు పెద్దాయన... మళ్ళీ తరువాత జరిగింది చెప్పసాగారు.

* * *

పెద్దాయన పెళ్ళినుంచి తిరిగి వచ్చేప్పుడే, చంద్రం వు ం టు న్న వూరు వెళ్ళారు. చంద్రం ఇంట్లోలేడు. ఏదో పని మీద పొరుగు బ స్తీకి వె ళ్ళా ట్ట. అతని భార్య ఈయన్ని బాగా ఎరుగును గనుక అతిధి మ ర్యా ద ల వీ బాగానే చేసింది.

ఈయన ఆ వధువు యిచ్చిన పొట్లాల్లో ఒకదాన్ని ఆమె కిచ్చి, పెళ్ళివద్ద తాను తెలుసుకున్న వి వ రా ల న్నీ చెప్పి, "ఏ కారణం, ఏ బేధాభిప్రాయాలున్నా_ ఆ పిల్లకు వీడి మీద గల ప్రేమాభిమానాల దృష్ట్యానైనా, వీడు పెళ్ళికి రావలసింది. వీడింత తెలివి తక్కువగా, అవాచ్యంగా ప్రవర్తించడం బాగుండలేదమ్మా" అని నిష్కర్షగా చెప్పేశారు.

ఆవిడేమో : ''అమ్మాయి పెళ్ళని నాతోనైనా మాట మాత్రం అనలేదండీ. అసలు శుభలేఖ వచ్చిందోలేదో...ఆయనిలా చేశారంటే నమ్మలేను" అందిట, ఆ కుటుంబం శుభలేఖ వె య్యా కు ం డా వుంటుందని పెద్దాయన అనుమానించగలరా ! ఛా, ఛ ! !...చంద్రం భార్య చెప్పిన మాటలకు ఈయన మ రి ం త

విస్తుపోయి, మరుసటి రైల్లో తిరిగి వచ్చేశారు.

ఈ అన్ని వివరాల దృష్ట్యానే పెద్దాయన "ఈ మనుషులు ఎందుకింత మారిపోతారో—" అని అంత గాఢంగా అనవలసివచ్చింది.

* * *

ఇదంతా విన్న నాకు మరింత విచిత్రంగావుంది ఈ వ్యవహారం. తనకు నచ్చిన వారి పెళ్ళికి వాళ్ళు పిలవక పోయినా—ఒకవేళ అది శత్రువుల యింటో జరుగుతున్నా సరే—వెళ్ళి రాకుండా మనసు నాపుకోలేని చంద్రం, తన బిడ్డలకంటె అభిమానంగా ప్రేమించే ఆ అమ్మాయి పెళ్ళికి వెళ్ళలేదంటే విచిత్రం కాదూమరీ!

నే నీ వితర్కంలో వుండగానే, పెద్దాయన ఏకబిగిని రెండు మూడు సిగరెట్లు వూదేశారు. ఆయన యింత ఆందోళనకరంగా ప్రవర్తించడం నేనింతకు ముందెన్నడూ చూడలేదు. తన అభిమానాన్ని చూరగొన్న చంద్రం, తన కర్థంకాని కొత్తవ్యక్తిగా రూపొందడమే ఇందుకు కారణమేమో!

* * *

నేను పెద్దాయన దగ్గర శెలవు తీసుకుని ఇంటికి వెళదామనుకుంటూండగా—పెద్దాయన కో వుత్తరం వచ్చింది. ఆయన దాన్ని విప్పి చదువుతూంటే—ఆయన ముఖంలో కొత్త వెలుగులూ,



"మా ఆవిడ ఇంకా రాలేదు. ఎక్కడైనా పడిపోయిందేమో చూసివస్తా."

భయంకరమైన చీకట్లూ దోబూచులాడుకుంటున్నాయి. నేను కుర్చీకి అతుక్కుపోయి ఆయనవంకే చూస్తున్నాను.

ఆయన ఆ వుత్తరాన్ని పూర్తిగా చదివి, పెద్దగా నిట్టూర్చి—దాన్ని నా కందిస్తూ: "చదువు" అన్నారు.

"..................

"నా తొలి సంతానం అకాల మృత్యువు వాతబడగా, భార్యా భర్తలం జీవితాలే శూన్యమైనట్టు దుఃఖిస్తున్న కాలంలోనైనా పలుకరించని మా బావగారు—పది రోజుల క్రితం హఠాత్తుగా వచ్చారు.

"వెలితిపడే వాణ్ణి కాదుగనుక బావగారుగా సకల మర్యాదలూ చేశాను. ఆయన వెళ్ళేప్పుడు ఒక మహాభియోగం

విసరిపోయారు. 'మీమట్టుకు మీరు తిని అనుభవిస్తూ పేరు సంపాదించుకుంటే సరా? తోబుట్టువును ఒక్కసారైనా పిలిచి పసుపూ కుంకం పెట్టిన పాపాన పోయావా? మీ అన్న చూడు, ఏటా చీరా రవికా పెట్టి, ఆలనా పాలనా చూస్తున్నాడు. మొన్నకు మొన్న నేనిదే విషయం ప్రస్తావిస్తే—నీ పేరెత్తవద్దని కస్సుమన్నాడు. కుటుంబానికి పెద్ద కొడుకు గనుక తనే పెట్టుపోతల లాంఛనాలన్నీ చూచుకోక ఏంజేస్తాడులే అని. నువ్వు అన్నమీదే అన్నీ వదిలి, రోజుకు రూపాయి సిగరెట్లు తగలేస్తూ దర్జా వెళ్ళబోస్తున్నావనీ, బాధ్యతలు తప్పించుకున్న జిత్తులమారివనీ అంతా అంటున్నారు' అని చెప్పాడు మా బావ.

"పైగా కారులో ఎక్కి వాళ్ళవూరికి టిక్కెట్టు కొనమని నాకు పురమాయిస్తూనే, 'ఈ మధ్య అన్న కూతురు దగ్గరకూడ అయిదో పదో అప్పుచేశావటగా? నీ సిగ్గు చితకా! మీ వదినావాళ్ళూ ఆ గుబ్బుగా చెప్పుకుంటున్నారు!! ఇంకా ఏ మొహం పెట్టుకుని చూస్తావురా వాళ్ళ మొహాలూ?' అని సాగదీశాడు.

"శుభలేఖల మీద అడ్రసులవీ వ్రాసింది మా బావగారేనని ఇప్పుడుగాని నాకు తెలియలేదు. ఆ నాడా విధంగా వచ్చి వెళ్ళిన ఆయన నాతో అమ్మాయి పెళ్ళి సంగతి ఈషణ్మాత్రమైనా చెప్పనేలేదు.

"అమ్మాయి పంపిన మనియార్డరు నా ఆత్మాభిమానాన్ని చిత్రవధ చేస్తుందో, ఆప్యాయతను కురిపిస్తుందో మీరు గ్రహించగలరు. . పైగా తన పెళ్ళికి వెళ్ళడానికి ఖర్చులకే ఆ సొమ్ము అమ్మాయి పంపిందని నాకెలా తెలుస్తుందీ?

"నేను పొరుగూరునుంచి తిరిగివచ్చేసరికి—మీరు వచ్చి వెళ్ళారనీ, పెళ్ళికి రానందుకు కోప్పడ్డారనీ తెలిసింది. వెంటనే అమ్మాయి అత్తవారి వూరు వెళ్లాను. అమ్మాయీ నేను ఎంతసేపు ఏవిధంగా విచారించామో చెప్పలేను. మా కన్నీటి తడి ఆరకముందే — మా అక్కగారు విసుళ్లు ప్రారంభించింది. 'ఓయబ్బ! కడుపులో లేంది, కావిలించుకుంటే వస్తుందా? పెళ్ళికి తొంగిచూసే గతిలేదు గాని—అన్న కూతురు అత్తవారింటికి వచ్చాడయ్యా—చిన్న వియ్యంకుణ్ణో, నా సోకు చూడండీ అన్నట్టూ!!' అంది.

"పెళ్ళిలో కనుపించని ఈ చుట్టం ఎవరా అని అప్పటికే గుసగుసలాడుకుంటున్న వియ్యాలవారు, మా అక్క చెప్పుళ్లు విని ముక్కులమీద వేళ్లు వేసుకుంటున్నారు. నన్ను పురుగును చూచినట్టు పులుకూ పులుకూ చూడ్డంలో వాళ్ల తప్పులేదు.

"అమ్మాయినీ అల్లుణ్ణీ మలుదోర్నాలకు మా యింటికే తీసుకు తెచ్చుకుందా

మని గంపెడాశతో వెళ్ళిన నేను — ఇక అక్కడ క్షణం కూడా వుండలేక పోయాను. అమ్మాయితో చెబితే గుండెలు బ్రద్దలు చేసుకుంటుందని, చెప్పకుండానే తిరిగి వచ్చేశాను.

"అమ్మాయి నన్ను క్షమించుతుందంటారా గురూజీ? క్షమించకుండా వుంటేనే మంచిదనుకుంటున్నాను!

"..................

"..................

మీ చంద్రం.''

* * *

పెద్దాయన మళ్ళీ చివాలునలేచి, కాలు గాలిన పిల్లిలా అటునిటు పచార్లుచేస్తూ, "ఛీ ఛి!'' అన్నారు.

"ఆ బావగారే—ఈ చంద్రం దగ్గర డబ్బు మెసులుతున్న రోజుల్లో వందా, రెండొందలూ చేబదులని పట్టుకెళ్ళి, మళ్ళీ దాని వూసేయెత్తలేదు. కలం ఒక్కటే ఆధారంగా తెలుగు పత్రికలలో జీవిస్తున్నట్టు జీవిస్తున్న చంద్రం—ఒకసారి పసిబిడ్డ అన్నంలోకి నెయ్యిలేక, సైకిల్ మీదనే ఇరువైమైళ్ళ దూరంవున్న అక్కగారి వూరు వెళ్ళాడు. గిద్దెడునెయ్యి యిమ్మని అడిగితే—పది గేదెల పాడి వుండికూడా, వెన్నపూసేమీ, రావడం లేదని వట్టి చేతుల్తో తిప్పి కొట్టిన అక్కా బావలు గురుజీ!" అన్నాను నేను.



"డబ్బు అడుక్కుంటున్నావు సిగ్గు లేదంటయ్యా!"
"ఏం చెయ్యను బాబూ! ఒకసారి నేను అడక్కుండా ఒక మనిషివద్ద డబ్బు తీసికున్నందుకు ఫలితంగా 6 మాసాలు జైల్లో ఉండాల్సి వచ్చింది."

పెద్దాయన చివాలున నా వేపు తిరిగి, నిప్పులు కురిసే కళ్ళతో చూస్తూ, "అవునయ్యా! చంద్రాన్ని బంధుమిత్రుల దగ్గర కొరగాని వాడుగా తీసివెయ్యడంలో వాళ్ళు నిపుణులేనని — నాకూ తెలిసింది... ఈ మనుషులు ఎందుకింత మారిపోతారో, ఛీ!!'' అన్నారు.

"ఈ మార్పుకి కారణం వొకటే గురూజీ. అది స్వార్థం." అన్నాను నేను

"వాళ్ళ స్వార్థంలో వాళ్ళు మురగవచ్చు. కాని ఇతర్లని వాళ్ళ బ్రతుకు వాళ్ళని బ్రతకనివ్వవచ్చుగా. వాళ్ళని తమమధ్యకు గుంజటం ఎందుకు, వాళ్ళ మనస్సులో విషం గుమ్మరించటం ఎందుకు?" అన్నారు పెద్దాయన. అని మళ్ళీ ఇటూ అటూ పచార్లు చెయ్యనారంభించారు. ★